# తుఫాన్

**కుసుమ**




నా ఇల్లు కూలింది.

ఒకరు కూలగొడితే కూలిందికాదు. దానంతట అది కూల్లేదు. తుపాన్ దెబ్బతిని కూలింది. ప్రాణ హాని జరక్కపోయినప్పటికీ. పెద్ద మొత్తంగా నష్టపోయింది. లేకున్నప్పటికీ కొద్దిపాటి సామాను-వంట సామాగ్రి ఇంటికప్పు- గోడలుకూలి కప్పలా నేల కరుసుకపోయింది.

పరాయిపంచ దొరికినప్పటికీ ప్రాణం ప్రాణంలో లేదు. మనిషి పడి పోయే లా ఈడ్చికొడుతున్న గాలి... బయట కాలు పెట్టేందుకు వీల్లేకుండా కుంభవర్షం ... ఎర్రగా రక్తం పులిమినట్లుగా మెరుస్తూ నీళ్ళు... గలగల శబ్దంచేస్తూ పొర్లు తున్నాయి. చెలరేగిన ప్రకృతి విజృంభణలో ఏ ఇల్లు కా ఇల్లు సముద్రంమీది నావలా అటు ఇటు ఊగిపోతోంది.

రక్కసి కోరల్లాంటి చిక్కటి తుపాన్!

చీకటిమూసిన ఆకాశంలో మేఘాల సైతాన్!!

గుప్పిట పట్టినట్లుగా ఉక్కటిల్లుతుంది. అందరి ముఖాల్లో దిక్కుమొఖం తాండవిస్తూంది. ఇప్పు డిప్పుడే వదిలేట్టుగాలేదు తుపాన్. అందులోంచి బయటపడి బట్ట కట్టిస్తుందన్న ఆశకూడా లేకుండా చేస్తుంది సైతాన్.

ముసలి. ముతకా భేదంలేకుండా అందరూ గడగడలాడిపోతున్నారు. అన్యాయం చేసినవారూ-చేయనివారూ, ఆడితప్పినవారూ - ఎప్పుడూ అసత్యాన్ని మాట్లాడేవారూ, రాజకీయ నాయకులూ-అంతో యింతో దైవభక్తిగల వినాయకులూ-కార్మికులూ-కర్షకులూ, ఉద్యోగులూ - సద్యోగులూ వారూ-వీరూ అనేమిటి అందరు తుఫాన్‌లోచిక్కుక పోయిన ప్రతి జీవి ప్రాణాల్ని అరచేతిలో పెట్టు కొని రామనామస్మరణ జరిపిస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయం గోడగడియారములా ధ్వనించ సాగింది. ఏ క్షణములో ఏం ప్రమాదం...ఎవరిల్లు కూలి ఎంత నష్టం ... ఎప్పటికప్పుడు కుమ్మరి పురుగులా భయం ప్రతిఒక్కరిని తొలుచసాగింది.

'ఛీ, ఏం జీవితం ఉండటానికి సరిఅయిన ఇల్లులేదు. కట్టుకున్న భార్యనీ, కన్నబిడ్డల్ని పరాయిపంచ పట్టించాను. అసలే మంచి ఇల్లు కట్టుకునే స్తోమతులేదు అనుకుంటే; వున్న ఇల్లు కాస్త కూలింది.'

"అయ్యో! యింకేముందండీ! ఈ ఇంటి వరండామీదికికూడా నీళ్ళు ఎక్కి వస్తున్నాయి." ఆదుర్దాపడుతూ దగ్గరగా వచ్చింది కుసుమ.

గదిలోనుంచి వరండామీదకువచ్చి చూచాను. 'బుడ బుడ'లాడుతూ భూమి ఊటపెట్టి నీరు పొంగి వస్తున్నట్లుగా వుంది. 'టఫ్'మని ధ్వనిస్తూ ఆకాశం నుంచి ఒకే పోతగా వర్షం. మనిషిని ఊగిస్తూ, వొణికిస్తూ చెవిగూబలు పగిలిపోయేలా 'హోరు' మంటూ ధ్వనిస్తూ ఈదరగాలి, రక్తం గడ్డకట్టి మనిషి చల్లబడిపోయేలావుంది వాతావరణం, అతి భయంకరంగా, క్రూరంగా, పగబట్టిన కోడెత్రాచులా బుసకొడుతూ.

చెదిరిపోతున్న గుండెల్ని చిక్కబట్టుకొని చెదర్లు పిల్లలిద్దరూ కప్పుక ముడుచుకపోయి మంచంమీద పడుకొని వున్నారు.

రెండు రోజుల నుంచి తినటానికి తిండిలేదు. కంటికి నిండా నిద్రలేదు. కసకసలాడుతూ వున్న పిల్లలిద్దరూ కళ్ళ లొట్టపోయి బొమికలుతేలి, పూచిక పుల్లల్లా తయ్యారయ్యారు. నా హృదయం ద్రవిం చుక పోయింది. కంటిలో చేరిన నీరు ఎవరికీ కని పించకుండా తుడుచుకున్నాను.

"నాన్నా! ఆకలి అవుతుంది" దుప్పటిలోంచి తల కొద్దిగా బయటికి వెళ్ళబెట్టి పొడిగా అన్నాడు పెద్దవాడు శ్రీనివాస్!

కడుపులోని మంట కానరాని మంట ఔతుంది. ఆకలి ఎందుకు కాదు? ఏంచేయను? ఈ పరిస్థితిలో ఏం చేయను? ఎవరైనా ఏం సహాయం చేయ గలరు? ప్రాణాలు దక్కుతాయాన్న పరిస్థితిలో వస్తుల విషయం ఎవరిక్కావాలి??

"పెద్దవాళ్ళం. మనమెట్లాగో నడికట్టు వేసుకో వచ్చు. పిల్లల విషయంచూస్తుంటే గుండె తరుక్కు పోతుంది. చిన్నవాణ్ణి చూడండి. కడుపుకి తిండి లేని కారణంగా నోటినుంచి-మాట పెగల్టంలేదు" కుసుమగొంతు పూడ్చుకపోయింది. ఆమె చెక్కిళ్ళ మీదుగా బరువుగా రెండు కన్నీటి బిందువులు

జారాయి.

"కంటినీరు కనిపించనీయకు కుసుమా! పిల్లలు చూసి బెంబేలెత్తి పోగలరు. కాని పరిస్థితిలో ఏం చేయగలం? ఎవరికి వారికి, ఏ ఇంటి కా ఇంటికి పరిస్థితి యిలాగేవుంది. ఇల్లుఇచ్చినాయన్ని బతిమి లాడితే యిన్ని బియ్యము పెట్టగలడు. కాని అవి ఉడికబెట్టే దెలా? పొడికట్టే లేదు. ఆ కారణం గానే వాళ్ళు ఈ రోజు ఊరుకుండి పోయారు." పిల్లలు వింటారని కాకపోయినా నా గొంతులోని ఆ మాటలు మెల్లగానే వచ్చాయి.

"భగవాన్! ఇదెక్కడి ప్రళయం?" సన్నగా నుదురు బాదుకుంది కుసుమ.

"ఆకలి దహించుకపోతూంది కడుపులో పేగులు మెలి తిరిగిపోతున్నాయ్ నాన్నా!" చిన్నగా దీనత్వం ఉట్టిపడేలా అన్నాడు శ్రీనివాస్. చిన్నవాడుకొద్దిగా కదిలి మూల్గాడు. "చలి...వొణుకు... ఆకలి ... అమ్మా ... నాన్నా" కుసుమ దగ్గరగావెళ్ళి ప్రేమగా చిన్నవాడి తలనిమిరింది. తెల్లగా పాలిపోయివున్న ఆమె ముఖంమీది చెక్కిళ్లు గుంట పడ్డాయి. చల్ల బడిన ఆమె రక్తంలో నుంచి వొణుకు బయలుదేరి పెదవుల్ని కదిలిస్తూండగా పిల్లల్ని బుజ్జగించింది.

"ఆగండమ్మా బాబు, నాన్న బియ్యం అడిగి తెస్తారు. కొద్దిసేపట్లో వండి పెడతానుగా. ఊరు కోండి" ఆమె గొంతులో శోకం సుళ్లు తిరిగింది. విశాలమైన ఆమె తెల్లటి కన్నుల్లో నీలవర్ణం ప్రతి ఫలించింది.

ఏం చేయలేని పరిస్థితి!

ఆంధ్ర ప్రజలకి కలిగిన దుస్థితి!!

మూగగా కొన్ని క్షణాలు తల్లడిల్లిపోయాను.

"వెళ్ళి అడగండి" అనలేక అన్నది కుసుమ.

గదిలోనుంచి బయటికి నడిచాను. అప్రయత్న ముగా నా దృష్టి వరండా మీదికి మళ్ళింది. నురగ కారుస్తూ వరండాని ముంచుక పైకి ఎగప్రాకుతుంది నీరు. నా గుండెలు 'గుబగుబ' లాడాయి ఎక్కడో 'పెళ పెళ' లాడుతూ ఇల్లు కూలిన చప్పుడు ... దూరంగా మనుషులు కేకలుపెడుతూ బిగ్గరగా ఏడు స్తున్న ధ్వని...ఎదురిల్లు నీరు నిండిపోయిన కార ణంగా ఇంటిమీదికెక్కారు. వర్షంలో తడుస్తూ... వొణుకుతూ సత్తువ లేక నరాలు బిగుసుకపోతుంటే ఆ ఇంటి ముసిలాడు ఎక్కలేక ఎక్కుతూ పట్టు తప్పి 'దభిల్లు'న క్రిందపడ్డాడు. 'రామా' కళ్ళు మూసుకొన్నాను. నీరు ... ఎటు చూచినా నీరు భయంకరంగా, భయానకంగా, అతి బీభత్స కరంగా...ఎన్నికల దుమారములా నీటిప్రవాహం నాలుగవ వంతు నేల పూర్తవుతుంది. విలువ నేల కరువైపోతుంది, నింగి నేల నీటిమయమైపోతుంది భగవాన్!

ఏం చేయలేని పరిస్థితి!

ఏ విధంగానూ తప్పించుకొనలేని దుస్థితి!!

స్వార్థం పట్టిన మనిషిలా తుపాన్ స్వైర విహారం చేస్తూంది.

దేశంలోని బ్లాక్ మార్కెటులా నీటి ప్రవాహం పొర్లుక వస్తూంది.

ఉద్యోగం కొరకు నిరుద్యోగి పరుగులా గాలి చెరిగి-చెరిగి వీస్తూంది.

చిక్కటి చీకటిలాంటి నిరాశ ... వస్తులు పడి నప్పటికైనా ప్రాణాలు దక్కవనే నిరాశ ..రక్తం గడ్డకట్టి చల్లబడిన దేహములో వున్న కొద్దిపాటి మిణుగురు లాంటి చైతన్యం ... వేడి నీరుకారి పోతుంది అందరు ఒక్కుమ్మడిగా చేతులెత్తే దుర్దినం సంక్రమించింది. 'హోయ' మంటున్న వాతావరణంలో కొన్ని క్షణాలు వొణికిపోయాను.

రాజయోగాన్ని వదలనని మొరాయిస్తున్న మంత్రులా వుంది తుపాన్!

ఆ మంత్రి పదవిని మింగేయాలని కూర్చున్న 'ప్రతిపక్ష రాహు' లా వుంది ఆకాశంలో మేఘాల సైతాన్!!

ఏ క్షణానికా క్షణం...యిప్పుడొచ్చే క్షణం... లింగాన్ని మింగిన పూజారిలా తుపాన్ మింగే స్తుంది. అందర్నీ ఒకేసారి "గుటకాయిస్వాహా" చేస్తుంది. బడి గంట విని బిలబిల్లాడిన పిల్లల్లా నా గుండెల్లో గుబులు 'గుబగుబ' లాడింది. చీకటి మూసిన ఆకాశములా నా తల మొద్దుబారింది. కొన్ని క్షణాలు కళ్ళుమూసుకొని తల పట్టుకొని వూగి పోయాను. రాజు నవ్వుతూ గుర్తుకి వొచ్చాడు.

అదృష్టవంతుడు. అవకాశాలను అందుబాటు లోనికి మలచుకొన్నవాడు. క్లాసుమేటుగా బి యస్సీ పూర్తిచేసి బి. ఇ లోనికి దుమికాడు. అవకాశమూ అదృష్టమూ లేని కరుణాకర్‌కి తనకూ పంతులు పనే మిగిలింది

రాజు బి. ఇ పూర్తిచేశాడు. ఆ మధ్య ప్రభుత్వం పేదవారివిషయమై గృహనిర్మాణ కార్య క్రమము తలపెట్టినప్పుడు అందులో తల దూర్చాడు. పెద్ద కాంట్రాక్టరయి ఎన్నో ఇళ్ల కట్టించాడు. తనూ ఒకటి కట్టించుకొన్నాడు.

గుండెలు వగిలి చచ్చేలాంటి ఈ ప్రళయ ములో ......

ఊగి తూగి లేచి ఒళ్ళు విరుచుకొంటున్న నీటి ప్రవాహములో ...

వర్షంలో 'తళ తళ' మెరుస్తుంది. సానపట్టిన నల్లటి బండలతో, కల్తీలేని సిమెంటుతో రాజు కట్టుకొన్న మేడ. మకుటంలేనీ మంత్రి పదవిలోని మహారాజు. ఎదురుపడిన అవిశ్వాస తీర్మానంలాంటి తుపాన్ని సహితం ఎదురించి నిలువగల్గుతుంది.

భక్తి, విశ్వాసముగల భార్య ఎంత ముఖ్యమో మనిషి ఉండేందుకు గట్టి ఇల్లుకూడా అంతముఖ్యం.

ఏమైనా ఈ దుస్థితి తొలగిపోతే ... కన్ను పెట్టిన ఆఫీసరులాంటి ఈ తుపాన్‌లోనుంచి బయట పడితే... అప్పుచేసి అయినా సరే! ఒక మంచి ఇల్లు కట్టించుకోవాలి. రాజుతో కట్టించుకోవాలి.

ఒక్కసారి "బడబడ"మంది. తృళ్ళిపడి చూచాను. ఎదురిల్లు కుప్పలా కూలింది. ఇంటిమీదున్న మను షులు పెద్దపెట్టున "హాహా" కారాలుచేస్తూ "బుడుగ్గు"న

# ఇదీ భారతం

భూమికోసం జరిగే పోరాటంలో, భూస్వాములు దాడులు జరపడం బీహారులో మామూలు. కాని, గత అక్టోబరు 23 న భూస్వాములు చేసిన దారుణం యింతవరకూ ఆ రాష్ట్రంలో జరగనిది.

బీహార్ - ఉత్తరప్రదేశ్ సరిహద్దు గ్రామ మైన ఉత్తరప్రదేశ్‌కు చెందిన బాలియాజిల్లా నార్హి గ్రామం భూస్వాములు, ఉమర్‌పూర్ దియారా గ్రామ రైతులపై దాడి చేయించారు. ఆ దాడికి వారు మూడువందల మంది గూండాలను పంపారు. ఆ గూండాలు బల్లాలూ, కత్తులూ, తుపాకులతో, పట్ట పగలు పొలంలో పని చేసుకుంటున్న ఆ కౌలుదార్లపై విరుచుకుపడ్డారు. కౌలుదార్లు పదిమంది అక్కడికక్కడే చనిపోయారు. తీవ్రంగా గాయపడిన పదకొండు మందిలో ఒకడు ఆస్పత్రిలో చనిపోయాడు.

ఆ గూండాలు తిరిగి వెళ్ళిపోతూ, చావ కుండా మిగిలి ఉన్నవారిని కొన్నిఫర్లాంగులు ఈడ్చుకుపోయారు. వారి గుడిసెలు తగుల బెట్టారు. చనిపోయిన వారి దేహాలను ముక్కలు ముక్కలుగా నరికి గంగానదిలో పారేశారు. ఇప్పటికీ నలుగురి శవాలు మాత్రమే దొరికాయి. దొరికిన వాటిలో స్థానిక యస్. యస్. పి. కార్యకర్త శివ దాహిన్ శవం కూడా ఉంది. ఆ శవానికి తలలేదు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త శ్రీరామ్‌గోండ్ శవమూ, ఇంకా అయిదు మందివీ యింకా దొరకలేదు.

ఈ చనిపోయిన వారి కుటుంబాల గాథ అత్యంత హృదయ విదారకంగా ఉంది. ఒక కుటుంబంలో సంపాదించే ముగ్గురూ ఆ భూస్వాముల దాడికి బలైపోయారు — ఆ కుటుంబంలో యిక మిగిలింది ఐదుగురు ఆడవాళ్ళు, ఒక మగబిడ్డ. కొత్తగా పెళ్ళి చేసుకున్నతను చనిపోయాడు. వాళ్ళ గుడి సెలు తగులబడిపోయాయి. ధాన్యం దోచుకు పోయారు.

మునిగారు. మరో నిమిషములో శవాలు తెప్పకట్టి నీటిపైకి తేలాయి. చూస్తూ సహాయపడలేని దుస్థితి పగవాడికి సహితం ఎదురు పడకూడదనుకునే పరిస్థితి... అయ్యో భగవాన్! ముక్కోటి ఆంధ్ర ముద్దుబిడ్డలగతి ... స్థితి. ఏమిటి?... ఏమిటీ తుపాన్? రక్కసికోరల మేఘాల సైక్లాన్??

* * *

చావుతప్పి కళ్ళు లొట్టపోయి బ్రతికి బయటపడ్డ మాటేకాని, కళ్ళకి కనిపిస్తున్న దృశ్యాలు చూస్తుంటే, ఎందుకు ప్రాణాలతో బయటపడింది, అనిపిస్తుంది. ఎన్ని ఇళ్ళు కూలాయి?...ఎందరు నిరాశ్రయులయ్యారు ??...ఎంత జన, ధన, జంతు నష్టం జరిగింది? ఊర్లకి ఊర్లు కొట్టుక పోయాయి. లెక్కకు మించిన జంతువులు చచ్చిపొయ్యాయి. చేతికందిన పంట చెల్లపాలయింది. ఎవరున్నారు? ఎవరు పొయ్యారు? 'అమ్మా...అమ్మా' అని ఒక పాప ఏడిస్తే, 'అయ్యో తల్లీ! నాన్న పోయాడు' అని మరొకతల్లి ఏడుస్తుంది. పోయిన వారికోసం కొందరేడుస్తుంటే; మనమూపోక ఎందుకు మిగిలామని మరికొందరేడుస్తున్నారు. శోకం ... ఎటు చూచినా కన్నీటి శోకం...చిన్నా-పెద్ద వ్యత్యాసం లేదు, కలిమి-లేమి భేదంలేదు. కులమతాల ప్రసక్తిలేకుండా అందరూ ... తుఫాన్‌లోనుంచి బయటపడిన వారందరూ...గుండెలు పగిలేలా... హృదయ విదారకంగా ... శోకంలో మెలితిరిగి పోతున్నారు. దీనికితోడుగా ఆకలి ఒకటి! అందర్నీ యింకాస్త బిగ్గరగా ఏడిపిస్తుంది.

ఎవరిది వారికుండాలి. ఎవర్ని ఎవరు భరించగలరు? ఎన్నాళ్ళు పోషించగలరు?? ఎవరి ఫలితం వారికి దక్కాలి. 'కలో గంజో' తమ ఇంట్లో త్రాగాలి. ఒకరి సహాయం ఏపాటిది? ఎన్నాళ్లు వుంటుంది?? కళ్ళ నీళ్ళు తుడువగలరు. ఉదార భక్తిగ ఒకటి-రెండు రోజులు పెట్టగలరు.

ప్రభుత్వం ఏదో సహాయం చేస్తుంది. నష్టపడి పోయినవారు ఏదో ఒకవిధంగా సర్దుకొంటున్నారు.

కూలిపోయిన ఇంటి చోటులో తాత్కాలికంగా కొద్దిపాటి పాక ఒక గది వేసే ప్రయత్నములో వున్నాను. అకస్మాత్తుగా కరుణాకరం ఊడిపడ్డాడు.

"ఏమిటి విశేషం? ఏమైనా...?" ఆదుర్దా పడి అడిగాను.

"లేదు బ్రదర్. కొద్దిపాటి తుపాన్ కొనే మాకు తగిలింది చెప్పుకో తగిన నష్టం జరుగలేదు."

"పోనీ, ఒక వైపు ప్రాంతమైనా సురక్షితంగా వుంది."

"ఔను - భారీగా దెబ్బతిన్నది మీ ప్రాంతమే! అందుకే పరుగెత్తుకొచ్చాను."

"థాంక్స్" నాపై వాడికి గల ప్రేమకి కౌగలించుకొన్నాను.

"అన్నట్టు ఈ పాక అయినా రెండు - మూడు గదులతో వేసుకుంటే పోలా?" వాడి వైపు కొరకొర చూచాను. కరుణాకరం గ్రహించాడు.

"అది కాదురా శంకరం. నన్ను అపార్థం చేసుకోకు. ఏదో నేనూ కొద్దిగా సహాయం చేయగలను" నాకు నవ్వొచ్చింది, ప్రేమగా వాడి వీపు తట్టుతూ అన్నాను. "నాకు ఇల్లు కట్టించిపెడతావట్రా కరుణా! అయితే ఒకమాట. ఇప్పుడేం నీ సహాయం వద్దు. నేను మంచి ఇల్లు కడుతున్నప్పుడు కాస్త పెద్ద మొత్తంగా సహాయం చేయ్. పుణ్యముంటుంది." కరుణాకరం నా నవ్వులో నవ్వు కలిపాడు.

రాజు ఇల్లు గుర్తుకి వచ్చింది. నేను అంత మంచి ఇల్లు ఈ జన్మలో కట్టలేను. ఎంతపుణ్యం చేసుకుంటే...?

"అన్నట్టు రాజు మళ్ళీ పుణ్యం చేసుకోవచ్చు"

"అదేమిటి?" నా కేసి తెల్లబోయి చూచాడు కరుణాకర్.

"కాంట్రాక్టు పట్టి ఎందరికో ఇళ్ళు కట్టించక పోడు"

"నీకు తెలియదూ?"

"లేదు"

"నేను అక్కడికి వెళ్ళే వస్తున్నాను. రాజు కట్టించిన కొన్ని క్వార్టర్స్‌పై రిపోర్ట్స్ వచ్చాయట. వెళ్ళి తనపైకివచ్చిన పరిస్థితిని సర్దుకొనబోయాడు"

"ఏమైంది?"


"'పక్కా'గ కట్టించ వలసిన ఆ క్వార్టర్స్ 'కచ్చా'గ కట్టించటము వలన యిదివరకే దెబ్బతిని వున్నాయి. అదేం పాపమో! అందరూ బయట పడ్డారు." కరుణాకరం ఒక్క క్షణంఆగి నుదురు తుడుచుకొన్నాడు.

"మరి, చెప్పు"

"ఈ తుపాన్‌కు అవి కూలాయి. రాజు అందులోనే వుండిపోయాడు."

"కరుణా...కరుణా" కరుణాకర్‌ని కౌగలించుకుని పోయాను నీరునిండిన కళ్ళతో.

*




## 250 మైళ్ళవేగంతో ఒకేమార్గంలోపోయే హోవర్‌క్రాఫ్ట్

నగరాలమధ్య, ఒక ప్రత్యేక మార్గంలో గంటకు 250 మైళ్ళవేగంతో పోయే హోవర్‌క్రాఫ్ట్ నిర్వహణఖర్చు మామూలు మోటారురవాణా సౌకర్యం నిర్వహణ ఖర్చుకంటే ఎక్కువగా ఉండవలసిన అవసరం లేదని ప్రముఖ రవాణాసౌకర్యాల సంస్థలలో ఒకటి ప్రకటించింది.

జనాభా రద్దీ ఎక్కువగా ఉండే నగరాలమధ్య రాకపోకలకు ఈ కొత్త రకం వాహనంబాగా ఉపయోగపడుతుంది. ఈ మార్గాన్ని కాంక్రీట్‌తో నిర్మించుతారు. దానిమీదినుంచి వచ్చే గాలిపొరమీద హోవర్‌క్రాఫ్ట్ పయనించుతుంది. బ్రిటన్‌లో ౭00 మైళ్ళ దూరంలో ఉండే నగరాల మధ్య ఇట్టి మార్గాల్ని నిర్మించడానికయ్యే ఖర్చు మామూలు మోటారుమార్గాల్ని నిర్మించడానికయ్యే ఖర్చుకంటే ఎక్కువగా ఉండదని ఈ సంస్థ అభిప్రాయ పడుతున్నది.

ఇటువంటి 20 మైళ్ళహోవర్‌క్రాఫ్ట్ మార్గమొకదాన్ని తూర్పుఇంగ్లండ్‌లో యీ సంస్థ నిర్మించనున్నది. 50 అడుగుల పొడవూ, 10 అడుగులు వెడల్పూ ఉండే హోవర్‌క్రాఫ్ట్‌తో ఈ మార్గంలో పరీక్షలు జరుపుతారు. వాహనం బరువు సుమారు 10 టన్నులుంటుంది. 300 మైళ్ళ వేగంలో పోతుంది.